విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దు

- ఆయుష్ ఆధ్వర్యంలో కేజీబీవీల్లో అవగాహన
- న్యూట్రిషన్ కిట్లు, రాగి లడ్డూలు పంపిణీ చేసిన వైద్యులు, ఉపాధ్యాయులు


మోపాల్ కేజీబీవీ విద్యార్థినులకు రాగి లడ్డూలు అందజేస్తున్న ఆయుష్ డాక్టర్ లలిత, సర్పంచ్ రవి


డిచ్‌పల్లి కేజీబీవీ విద్యార్థినులకు రాగి లడ్డూలు అందజేస్తున్న సర్పంచ్ రాధ, ఆయుష్ డాక్టర్ మాధవి

డిచ్‌పల్లి : విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపాలని, పరీక్షలంటే ఒత్తిడికి గురికావద్దని ఆయుర్వేద ఆస్పత్రి డాక్టర్ మాధవి (డిచ్‌పల్లి), డాక్టర్ జి.లలిత (పడకల్, జక్రాన్‌పల్లి) సూచించారు. సోమవారం డిచ్‌పల్లి, మోపాల్, జక్రాన్‌పల్లి మండలాల్లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో బాలికలకు సాంప్రదాయ వైద్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థినులకు న్యూట్రిషన్ కిట్లు, మిగిలిన విద్యార్థినులకు రాగి లడ్డూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి, డాక్టర్ లలిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కేజీబీవీల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్రాన్‌పల్లి ఎంపీపీ కుంచాల విమలరాజు, సర్పంచులు సర్పంచ్ గడ్డం రాధ కిష్టారెడ్డి, జక్కం చంద్రకళ, రవి, కేజీబీవీ ప్రిన్సిపాల్స్ బి.సవిత, డి.సుప్రజ, స్వప్న, ఫార్మాసిస్టులు ధనలక్ష్మి, నవనీత, మురళి, రమేష్, వరలక్ష్మి, గౌతంరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి



డిచ్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగానే రూ.లక్ష లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని, లావుని పట్టాలున్న రైతులందరికీ పంట రుణాలు మంజూరు చేయాలని డిచ్‌పల్లి మండలం రాంపూర్ (డి) సొసైటీ మహాజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రాంపూర్ సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్ అధ్యక్షతన సోమవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో రాంపూర్, తిర్మన్‌పల్లి గ్రామాల్లో దుకాణాల సముదాయాలను నిర్మించామన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చైర్మన్ తారాచంద్ తెలిపారు. ఆర్థిక లావాదేవీలను సొసైటీ సీఈవో నాగరాజ్ చదివి వినిపించారు. వైస్ చైర్మన్ స్వామి, డైరెక్టర్లు, సర్పంచులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం అందించాలని, రక్తహీనత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీడీపీఓ సౌందర్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ముదక్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరబాలికలకు తృణధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచి రాగుల సుజాత, సూపర్‌వైజర్లు జకీరాబేగం, సమీనా, స్వరూప, సీతాకుమారి, అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది, ఆశాలు, కిశోరబాలికలు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలు



ధర్పల్లి: విద్యార్థులు చిరుధాన్యాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ బుజ్జి అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. పోషణ పక్షంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కిశోర బాలికలిలో రక్తహీనతను గుర్తించేందుకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



ధర్పల్లి (ఇందల్వాయి): ఇందల్వాయి మండలం మేగ్య నాయక్ తాండకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సోమవారం ఎంపీపీ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బాజిరెడ్డి జగన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేస్తున్న అభివద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి చరణ్, ఉప సర్పంచ్ దరిసింగ్, మాజీ ఎంపిటిసి హుస్సేన్ నాయక్, గణేష్ ,ఉదయ్ రమేష్, శీను తదితరులున్నారు.

ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన



జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో సోమవారం ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కం చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీ సభ్యులు తలారి మరియా సతీష్, గడ్డం గంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, వ్యాపార వేత్త పైపుల రాజారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, వీడీసీ సభ్యులు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ ఇన్‌చార్జి, పీడీలను సస్పెండ్ చేయాలి


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ స్పోర్ట్స్ ఇంచార్జీ సంపత్, ఫిజికల్ డైరక్టర్ బీఆర్‌నేతలను సస్పెండ్ చేయాలని వర్సిటీ ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో వర్సిటీ స్పోర్ట్స్ ఇంచార్జీ, ఫిజికల్ డైరక్టర్ ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శివ మాట్లాడుతూ.. వర్సిటీలో స్పోర్ట్స్ బోర్డ్ ఏర్పడినప్పటికీ కావలసిన పరికరాలు, సరైన క్రీడా మైదానం లేకపోవడం సిగ్గుచేటన్నారు. క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల క్రీడాకారులు తెయూ జట్టు తరపున సౌత్‌జోన్, ఆల్‌ఇండియా నేషనల్ లెవెల్ గేమ్స్‌కు వెళితే వారికి ట్రావెలింగ్ అలవెన్సులు, క్రీడాదుస్తులు అందించక పోవడం సరికాదన్నారు. అకౌంట్ సెక్షన్ నుంచి స్పోర్ట్స్ అకౌంట్‌లో డబ్బులు వేసినప్పటికీ క్రీడాకారులను ఆఫీస్ చుట్టూ తిప్పుకోవడం శోచనీయమన్నారు. ఇందూరు విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ ప్రమోద్, జయంత్, శ్రవణ్, మహేశ్ ఉన్నారు.

ఫిజికల్ డైరెక్టర్ క్షమాపణ

తెయూ(డిచ్‌పలి) : వర్సిటీలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్న వర్సిటీ స్పోర్ట్స్ డైరక్టర్ సంపత్, ఫిజికల్ డైరక్టర్ బీఆర్‌నేతలపై తెయూ వీసీకి ఫిర్యాదు చేయగా పీడీ నేతను తన ఛాంబర్‌కు పిలిపించిన వీసీ అతడి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడాకారులను మరోసారి ఇబ్బందులకు గురిచేయనని, విద్యార్థి సంఘాల గురించి మాట్లాడిన మాటలకు పీడీ నేత క్షమాపణ కోరారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని కంజర్, కులాస్‌పూర్, మోపాల్, నర్సింగ్‌పల్లి, సిర్పూర్ గ్రామాల్లో గిరిరాజ్, ఉమెన్స్, ఎస్‌వీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శిబిరాలు సోమవారం మూడోరోజు కొనసాగాయి. కంజర్‌లో అంగన్‌వాడీ పిల్లలకు వెల్ బేబీ షో ప్రోగ్రాం నిర్వహించి బహుమతులిచ్చారు. మోపాల్‌లో జీజీ కళాశాల ఆధ్వర్యంలో శిబిరం కొనసాగుతోంది. సర్పంచులు భరత్ కుమార్, మమత సాయిరెడ్డి, క్యాతం రవి, సాయిరెడ్డి, ముత్యంరెడ్డితో పాటు కో ఆర్డినేటర్లు సుమలత, సునీత, మౌనిక పాల్గొన్నారు.

మల్లారంలో..

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ జిల్లా కేంద్రం నిశిత కళాశాల విద్యార్థుల సేవా కార్యక్రమాలు రూరల్ మండల మల్లారం గ్రామంలో కొనసాగుతున్నాయి. సోమవారం విద్యార్థులు రోడ్లపై చెత్తను తొలగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు సేవాభావం కలిగి ఉండాలన్నారు. సర్పంచ్ నగేష్, కళాశాల చైర్మన్ నిఖిత, కో ఆర్డినేటర్ రాజు, డైరెక్టర్ షేక్, ప్రిన్సిపల్ స్వప్న, ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణప్రసాద్, అధ్యాపక బృందంపాల్గొన్నారు.

కార్యకర్తల బలమే నాకు శ్రీరామరక్ష


మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ : పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, వారి బలమే నాకు శ్రీరామరక్ష అని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు.సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలను సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, అయినప్పటికి ప్రతిపక్షాలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం మిషన్ భగీరథతో ఏ గ్రామంలో నీటి సమస్య లేదని ఒక్క బోరు కూడా వేయడం లేదన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి కొన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు రాకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్, మాన్‌సింగ్, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజన్న, పీఏసీఎస్ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు రాజేందర్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డిని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి పరామర్శించారు. సంతోష్‌రెడ్డి తండ్రి రామన్న వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సంతోష్‌కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.

'మానవతా సదన్'కు రూ. 2.50 లక్షల విరాళం

సుభాష్‌నగర్ : డిచ్‌పల్లి మండలకేంద్రంలోని మానవతాసదన్‌లో డైనింగ్ హాల్ కోసం రూ. 2.50 లక్షలను నవ్యభారతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ క్యాతం సంతోష్‌కుమార్ సోమవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు అందజేశారు. మానవ తాసదన్‌లో ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న అనాథ బాలల ఆవాసకేంద్రంలో పిల్లలకు ప్రత్యేకంగా డైనింగ్ హాల్ లేకపోవడంతో జిల్లా విద్యాశాఖ పూర్వ కార్యాలయంలోని రేకులు, ఇనుప స్తంభాలతో షెడ్ ఏర్పాటు చేశారు. ఈ షెడ్డును డైనింగ్ హాల్‌గా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పే ర్కొన్నారన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖ ర్, డీసీవో సింహాచలం, మానవతా సదన్ కో ఆర్డినేటర్ సుధాకర్‌రావు, కేర్ టేకర్ అందె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో హీరో రామ్ చరణ్ బర్త్ డే

ఇందూరు : నగరంలోని స్నేహ సొసైటీ పాఠశాలలో సినీ నటుడు రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ సంతోష్, కులచారి నవీన్, శ్రీధర్, శంకర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



మెనూ ప్రకారం భోజనం అందించాలి

నిజామాబాద్ అర్బన్ : గురుకులాలు, ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. సోమవారం ఎన్ఆర్‌భవన్‌లో సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి కొన్ని సంక్షేమ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. కుళ్లిన కూరగాయలను తీసుకొచ్చి వండుతున్నారని, పెరిగిన మెస్ చార్జీల ప్రకారం భోజనం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు మనోజ్, దేవిక పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో తండాలు



నిజామాబాద్‌నాగారం : కనీస వసతులు లేక అనేక గిరిజన తండాలు సమస్యలు సుడిగుండంలో చిక్కుకుని విలవిలలాడుతున్నాయని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. సోమవారం వినాయక్‌నగర్‌లో సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తాగునీటి సౌకర్యం లేక అనేక మంది గిరిజనులు ఇబ్బందులు పడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం బాధ్యులు మురళీధర్, రమేష్‌ఉన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌ను మార్చండి



నిజామాబాద్‌నాగారం : పెన్షనర్లు, ఉద్యోగులు, జర్నలిస్టులు వారి కుటుంబాల కోసం నిర్వహిస్తున్న వెల్‌నెస్ సెంటర్‌ను జీజీహెచ్ నాల్గో అంతస్తు నుంచి మార్చేందుకు సహకరించాలని సోమవారం మేయర్ నీతూకిరణ్‌కు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వయోవృద్ధులు రిటైర్డ్ ఉద్యోగులు నాల్గో అంతస్తుకు వెళ్లి వైద్య సేవలు, మందులు, పొందటం ఇబ్బందిగా మారడంతో వెల్‌నెస్‌కు ఎవరూ వెళ్లడం లేదన్నారు. సమస్యను తప్పక పరిష్కరిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. జిల్లా నాయకులు ముత్తారం నరసింహస్వామి, ఈవీఎల్ నారాయణ , ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



సిరికొండ : మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామ శివారులో పోట్ల గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి రూ.12 లక్షల నిధులు మంజూరు చేయించానని, మరిన్ని నిధులిస్తానన్నారు. మండల కేంద్రంలో బంజారా భవనంలో సేవాలాల్ మహరాజ్ విగ్రహన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాన్‌సింగ్, వీడీసీ చైర్మన్ నర్సారెడ్డి, ఎంపీటీసీ గోవర్ధన్, సర్పంచ్ లక్ష్మీ, గంగారెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. శుభ్రం చేశారు..



కోటగల్లిలో అపరిశుభ్రంగా ఉన్న డ్రెయినేజీ(ఫైల్)   శుభ్రం చేసిన అనంతరం..

నగరంలోని 25వ డివిజన్‌లో కోటగల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ పక్కన పైపులైన్ అడ్డంగా ఉండడంతో మురికినీరు నిలిచిపోయింది. దీంతో దుర్వాసన వస్తోందని 'సాక్షి'లో కథనం ప్రచురించగా మున్సిపల్ సిబ్బంది స్పందించారు. చెత్తాచెదారాన్ని తొలగించారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం


నడిపల్లి జీపీలో కంటివెలుగు సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీవో కిషన్‌రావు తదితరులు

డిచ్‌పల్లి : మండలంలోని మేజర్ గ్రామం నడిపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో 2,701 మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సంతోష్, డాక్టర్ మానస తెలిపారు. గత నెల 22న నడిపల్లిలో ప్రారంభించిన కంటి వెలుగు –2 శిబిరం నెలరోజులకు పైగా విజయవంతంగా కొనసాగి సోమవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా కంటివెలుగు సిబ్బందిని సన్మానించారు. ఇన్‌చార్జి ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు మాట్లాడుతూ దూరపు చూపు సమస్య ఉన్న వారికి త్వరలోనే కళ్లద్దాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణాధికారి శంకర్, సూపర్‌వైజర్ ఎలిజబెత్‌రాణి, కంటి వైద్య నిపుణులు స్వప్న, డాట ఎంట్రీ ఆపరేటర్ సౌమ్య, ఏఎన్ఎం సుజాత, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

శిబిరాలు ప్రారంభం

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి, మిట్టాపల్లి గ్రామాల్లో సోమవారం కంటివెలుగు రెండోవిడత శిబిరాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు పానుగంటి రూప సతీష్‌రెడ్డి, తేలు గణేష్ ప్రారంభించారు. ఎంపీవో నిట్టు కిషన్‌రావు, ఎంపీటీసీలు ఎంబడి సంతోషం, గంగాధర్, ఉప సర్పంచ్‌లు, డాక్టర్ నవత, మహేష్, అక్బర్ తదితరులున్నారు.

సీతారాముల కల్యాణ మహోత్సవాలు ప్రారంభం

నిజామాబాద్ సిటీ : నగరంలోని ఆర్యనగర్ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బ్రహ్మోత్సవాలు నేటి నుంచి మొదలుకానున్నయని ఆలయ కమిటీ అధ్యక్షుడు న్యాతికాల గంగాధర్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు మహాగణపతి పూజ, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలుంటాయని, 30న శ్రీ సీతారాముల కల్యాణం, 31న స్వామివారి మహాసామ్రాజ్య పట్టాభిషేకం ఉంటుందన్నారు.

ఎల్‌వోసీ లెటర్ అందజేత

ధర్పల్లి (ఇందల్వాయి) : ఇందల్వాయి మండలం గండి తండాకు చెందిన బి.నరేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ముందస్తు చికిత్స కోసం మంజూరైన రూ.1.25 లక్ష ఎల్‌వోసీని ఎమ్మెల్యే బాజిరెడ్డి ఎంపీపీ రమేష్ నాయక్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు.

జన చైతన్య యాత్ర సభను సక్సెస్ చేయాలి

నిజామాబాద్‌నాగారం : 29న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జనచైతన్య యాత్ర ముగింపు సభను సక్సెస్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ రమేశ్ బాబు పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్, పి సూరి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్‌సీఎస్ఎఫ్ సర్వసభ్య సమావేశం

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలం సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ సర్వసభ్య సమావేశం రేపు(బుధవారం) ఉదయం 10 గంటలకు జరుగనుందని ఎన్‌సీఎస్ఎఫ్ పరిరక్షణ కమిటి చైర్మన్ కే సాయారెడ్డి తెలిపారు. సోమవారం సమావేశానికి సంబంధించి రూరల్ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడారు. అతిముఖ్యమైన ఈ సమావేశానికి అధికారులు, ఫ్యాక్టరీ డైరెక్టర్లు, కమిటి సభ్యులు, రైతులు, వాటదారులు పాల్గొనాలని ఆయన కోరారు.



బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,600	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	54,020		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	60	80	పచ్చిమిర్చి	35	60
దొండకాయ	35	60	దోసకాయ	15	30
జిర్రినుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	50	70
పుదీనా	30	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	230
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్–1– జాన్ వైక్ చాప్టర్–4 – 10.15,4.10
బలగం –1.20,7.30
ఆరెంజ్(తెలుగు)–10.20
స్క్రీన్–2– ఆరెంజ్–తెలుగు–10.30,7.30
జాక్ వైక్ చాప్టర్–4 –1.20,10.25
రంగమార్తాండ–4.30
స్క్రీన్–3– దాస్ కా దమ్కీ – 10.30, 1.30, 4.30, 7.30,10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– జాన్ విక్ చాప్టర్–4(తెలుగు),12.00
జాన్ విక్ చాప్టర్–4(ఇంగ్లీష్),3.30,7.00,10.30
స్క్రీన్–2 – రంగమార్తాండ–12.05
దాస్ కా దమ్కీ–3.20 ,10.00
జాన్ విక్ చాప్టర్–4 (తెలుగు)–6.30
స్క్రీన్–3– కోస్టి –(తెలుగు)–10.20,1.20
గీతసాక్షిగా –(తెలుగు),4.05
రంగమార్తాండ –(తెలుగు)7.00,10.15
స్క్రీన్–4– తు జాతి మే మక్కర్(హిందీ),1.05
బలగం–(తెలుగు),4.35,10.20
ఫజామ్..ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్,7.25

దేవి	దాస్ కా దమ్కీ
నటరాజ్	కోస్టి (తెలుగు)
లలితామహల్	రంగమార్తాండ
విజయ్	బలగం

సంక్షిప్తం

గూపన్‌పల్లిలో క్షయ వాధి నివారణ దినోత్సవం



నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం గూపన్‌పల్లి(మూడవ డివిజన్)లో క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం గ్రామంలో గ్రామ ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదక్‌పల్లి పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ అశిశ్ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, టీబీ సూపర్‌వైజర్ స్రవంతి, యహియ ఖాన్, ఏఎన్ఎం రజని, ఆశ వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి : ఏప్రిల్ 23న భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర 2వ మహాసభ వాల్‌పోస్టర్లను నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో జిల్లా అధ్యక్షులు పుట్టవరదయ్యతోపాటు పలువురు సోమవారం ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, జిల్లా ఉపాధ్యక్షుడు శివరాజు, సహాయకార్యదర్శి దుద్దు గంగాధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలి

సుభాష్‌నగర్ : మాక్లూర్ మండలంలోని మామిడిపల్లిలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉన్నతాధికారులతో జాయింట్ సర్వే చేయించి మిగులు భూమి పేద, దళిత కుటుంబాలకు పంపిణీచేయాలని బహుజన జాగృతి జిల్లా అధ్యక్షుడు బండారి రాములు కోరారు. ఈమేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్ట పై ఉన్న శివాలయంలోని లింగానికి సోమవారం భ క్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ కుటుంబసభ్యులు, గుంజిలి గ్రామ సొసైటీ చైర్మన్ రంజిత్‌కుమార్ పా ల్గొని స్వామివారికి పాలాభిషేకం చేశారు. గుంజి గ్రామం నుంచి 100మంది భక్తులు రామాలయం, అయ్యప్ప ఆలయం, దుర్గామాత ఆలయాలను సందర్శించారు. అన్నదానం స్వీకరించారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మోపాల్ మండలకేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.5లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీటీసీ ముత్యం సోమవారం భూమి పూజ చేశారు. సింగం సతీష్‌రెడ్డి, పరుశరాం, సవీన్‌రెడ్డి, సంతోష్, నరేష్, జనార్ధన్, భూమారెడ్డి పాల్గొన్నారు.